# బరబ్బ

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

**బెన్ లేక బర్ అనగా కుమారుడు అని అర్ధం. అబ్బ అనగా తండ్రి అని అర్ధం.**

**తండ్రి యొక్క కుమారుడు అని అర్ధమిచ్చే పేరు కలిగిన వ్యక్తిగా ఇతడు ఉన్నప్పటికి ఇతని జీవితము అందుకు పూర్తి భిన్నము గా ఉన్నట్టు పరిశుద్ధ గ్రంధం చెబుతున్నది.**

**బరబ్బ= బర్+అబ్బ= కుమారుడు+తండ్రి= యేసుక్రీస్తు.** పేరైతే దేవునిది..కాని వ్యక్తిత్వం చూస్తే......,?

1. **ఒక ఖైదీ:**

**మత్తయి 27:16** ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక **ఖయిదీ** చెరసాలలో ఉండెను.

**మనమైతే క్రీస్తు యేసు యొక్క ఖైదీలుగా ఉండాలి. అనగా ఆయన ప్రేమ చేత మనము బంధించబడి యుండాలి. క్రీస్తు కొరకు ఖైదు చేయబడాలి.**

**ఎఫెసీ3:1** ఈ హేతువుచేత అన్యజనులైన మీ నిమిత్తము క్రీస్తు యేసు యొక్క ఖైదీనైన పౌలను నేను ప్రార్థించుచున్నాను.

**ఎఫెసీ 4:3** ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.

**2 తిమోతి1:8** కాబట్టి నీవు మన ప్రభువు విషయమైన సాక్ష్యమును గూర్చియైనను ఆయన ఖైదీనైన నన్ను గూర్చియైనను సిగ్గుపడక, దేవుని శక్తినిబట్టి సువార్తనిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడవై యుండుము.

2. **చెరసాలలో ఉన్న వాడు:**

**మత్తయి 27:16** ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖయిదీ **చెరసాలలో ఉండెను**.

**మనమైతే సువార్త నిమిత్తము చెరసాలకు వెళ్ళడానికి సిద్ధపడాలి.**

**అపొస్తలుల కార్యములు 5:25** **అప్పుడు ఒకడు వచ్చి ఇదిగో మీరు చెరసాలలో వేయించిన మనుష్యులు(అపొస్తలులు) దేవాలయములో నిలిచి ప్రజలకు బోధించుచున్నారని వారికి తెలుపగా**

**అపొ. కా 12:4,5** **అతని(పేతురు)ని పట్టుకొని చెరసాలలో వేయించి, పస్కా పండుగైన పిమ్మట ప్రజలయొద్దకు అతని తేవలెనని ఉద్దేశించి, అతనికి కావలియుండుటకు నాలుగు చతుష్టయముల సైని కులకు అతనిని అప్పగించెను. పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతనికొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థనచేయుచుండెను.**

**అపొ. కా 16:40** **వారు(పౌలు,సీల) చెరసాలలో నుండి వెలుపలికి వచ్చి లూదియ యింటికి వెళ్లిరి; అక్కడి సహోదరులను చూచి, ఆదరించి బయలుదేరి పోయిరి.**

**2 కొరింథీ11:23** వారు క్రీస్తు పరిచారకులా? వెఱ్ఱివాని వలె మాటలాడుచున్నాను, నేనును మరి యెక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసపడితిని, మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని, అపరిమితముగా దెబ్బలు తింటిని, అనేక మారులు ప్రాణాపాయములలో ఉంటిని.




3. **అధికారులను ఎదిరించేవాడు:**

**మార్కు 15:7** **అధికారుల నెదిరించి**, కలహములో నరహత్య చేసినవారితో కూడ బంధించబడియుండిన బరబ్బ అను ఒకడుండెను.

**మనమైతే అధికారులకు లోబడి యుండాలి**

**రోమా13:1,2** ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదిరించువారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు.

**అధికారుల కొరకు ప్రార్థించాలి:**

**1 తిమోతి2:2** రాజుల కొరకును అధికారులందరి కొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చ రించుచున్నాను. కాని దైవ వ్యతిరేఖ పనులు చేయడానికి బలవంతము చేయబడినప్పుడు మాత్రమే అధికారులను ఎదిరించాలి.

**అధికారులను ఎప్పుడు ఎదిరించాలి:**

*Ex:-* 1. **మొర్దెకై (ఎస్తేరు3:2)** **మోకాళ్లు ని హామానుకు నమస్కరించమన్నప్పుడు మొర్దెకై తిరస్కరించాడు.**

2. **షద్రకు,మేషాకు, అబేద్నెగో (దానియేలు3:16-18)** **రాజు వద్దనే ప్రార్థించాలి. దేవునికి ప్రార్థన చేయకూడదన్నప్పుడు రాజాజ్ఞను తిరస్కరించారు.**

3. **దానియేలు(దానియేలు6:16)** **రాజు ప్రతిమను నమస్కరించమన్నప్పుడు రాజాజ్ఞను తిరస్కరించాడు.**

4. **కలహించేవాడు:**

**మార్కు 15:7** అధికారుల నెదిరించి, **కలహములో** నరహత్య చేసినవారితో కూడ బంధించబడియుండిన బరబ్బ అను ఒకడుండెను.

**మనమైతే కుటుంబంలో గాని, సంఘంలో గాని, సమాజంలో గాని కలహించకూడదు.**

**1 కొరింథీ 1:11** నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మునుగూర్చి క్లోయె యింటివారివలన నాకు తెలియవచ్చెను.

5. **నరహత్య చేసిన వారితో కూడా :**

**మార్కు 15:7** అధికారుల నెదిరించి, కలహములో **నరహత్య చేసినవారితో** కూడ బంధించబడియుండిన బరబ్బ అను ఒకడుండెను.

**మనమైతే నరహత్య చేయకూడదు, చేయువారితో సహవాసము కలిగియుండ కూడదు.దేవుని స్తుతించడానికి మనలను ఏర్పాటు చేసుకున్నారు. మనం పట్టణంలో అల్లరి చేయడం ఏంటి?**

**మత్తయి 5:21,22** నరహత్య చేయవద్దు; నరహత్య చేయువాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు




లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పు వాడు మహా సభకు లోనగును; ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును.

**సహోదరుని కోపపడు వాడు, సహోదరుని చూచి వ్యర్థుడా అనువాడు, ద్రోహీ అని చెప్పువాడు నరహంతుకుడు విమర్శ చేయబడునట్లు విమర్శ చేయబడతాడు.**

1యోహాను3:15 తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు.

6. **పట్టణంలో అల్లరి జరిగించినవాడు:**

లూకా 23:19 **వీడు పట్టణములో జరిగించిన యొక అల్లరి నిమిత్తము**ను నరహత్య నిమిత్తమును చెరసాలలో వేయబడినవాడు.

**మనమైతే అల్లరి చేయకూడదు.**

ఎఫెసీ4:31 **సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. అది శరీరకార్యమని వాక్యము తెలియజేస్తుంది.**

గలతీ5:21 **భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.**

**అల్లరి(Message.Number:20)ని గురించి గత దినాలలో శ్రేష్టమైన అంశాన్ని ధ్యానము చేశాము, దయచేసి గమనించండి**

7. **పిలాతు, ప్రధాన యాజకులు, ప్రజలను ప్రేరేపించగా ఏసుక్రీస్తు కు బదులుగా విడుదల చేయబడ్డాడు:**

మత్తయి27:17,18 **కాబట్టి జనులు కూడి వచ్చినప్పుడు పిలాతు నేనెవనిని. విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అని వారిని అడిగెను. ఏలయనగా వారు అసూయ చేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి యుండెను.**

లూకా 23:18 **వారందరు వీనిని చంపివేసి మాకు బరబ్బను విడుదల చేయుమని ఏకగ్రీవముగా కేకలువేసిరి.**

**బరబ్బలో ఉన్న లక్షణాలన్నీ మనలోను ఉన్నాయని (ప్రభువును ఎరుగక మునుపు ఉండేవని) జ్ఞాపకము చేసుకుందాం. బరబ్బ స్థానములో యేసయ్య శిక్షించబడ్డాడు. ఆ కారణముగా బరబ్బ విడుదల చేయబడ్డాడు. నేడు మన దోషశిక్ష స్థానములో యేసయ్య ఆ శిక్షను అనుభవించిన కారణముగా నేడు మనము పాపముల నుండి విడుదల పొందుచున్నాము.**

**Conclusion:**

**ఈ రోజు క్రైస్తవులు, విశ్వాసులు, ప్రార్థనా పరులు, దేవుని బిడ్డలు అని పేరు పెట్టుకున్న మన జీవితము ఆ పేరుకు తగినట్టుగా లేకుండా బరబ్బ జీవితము వలె దేవునికి విరోధమైన జీవితము జీవిస్తున్నామా? పరిశీలించుకొని సరిదిద్దుకుందాం.**